# తెలంగాణ ఆర్‌టిసి కార్మికుల సమ్మెను వెంటనే పరిష్కరించాలి

**అక్టోబరు** 5వ తేదీనుండి తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి) కార్మికులు తమ డిమాండ్ల సాధనకై సమ్మె జరుపుతున్నా, తెలంగాణా రాష్ట్రప్రభుత్వం ఆ సమ్మెపట్ల మొండివైఖరిని ప్రదర్శించటాన్ని "జనశక్తి" తీవ్రంగా ఖండిస్తోంది. హైకోర్టు కార్మికులకు జీతాలు చెల్లించాలని నిర్దేశించినప్పటికీ, ఆ తీర్పు అమలును ఓడించటంకోసం-కార్మికుల జీతాలు చెల్లించటానికి సంస్థ వద్ద నిధులు లేవు అంటూ ఆర్‌టిసి యాజమాన్యం కోర్టుకు చెప్పిన తీరు ఆర్టీసీ యాజమాన్యమూ-దాన్ని నిర్దేశిస్తున్న తెలంగాణా ప్రభుత్వము సమ్మెపై ఎంతటి దారుణంగా కక్షగట్టారో తేటతెల్లం చేస్తోంది. ప్రభుత్వ-ఆర్టీసీ యాజమాన్యపు యీ కక్ష సాధింపు చర్యను "జనశక్తి" ఖండిస్తోంది. ఆర్టీసి కార్మికుల సమ్మెపై తెలంగాణా రాష్ట్రప్రభుత్వం సాగిస్తున్న వివిధ రకాల అణచివేత చర్యలను 'జనశక్తి' ఖండిస్తోంది. పంతాలూ, పట్టుదల, మొండితనాలను వీడి తెలంగాణా ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం సమ్మెను సత్వరమే పరిష్కరించాల్సిందిగా 'జనశక్తి' డిమాండు చేస్తోంది.

ooo